

లేబర్ కోడ్‌లు రద్దయ్యే వరకు పోరాటం

-జిల్లా, మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు -జిల్లా వ్యాప్తంగా సమ్మె విజయవంతం

ప్రజాశక్తి కర్నూల్ కార్పొరేషన్/కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లు రద్దు అయ్యేంతవరకు కార్మిక వర్గం పోరాడుతుందని ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు. జిల్లా కేంద్రంతోపాటు మండల కేంద్రాలలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. బ్యాంకు, ఎల్ఐసి, పోస్టల్ ఉద్యోగ సంఘాలు పాల్గొన్నాయి. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం కర్నూలు నగరంలో స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం నుండి రాజ్ విహార్ సెంటర్, మెడికల్ కాలేజ్ మీదుగా కలెక్టర్ ఆఫీస్ వరకు భారీ కార్మిక ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన అనంతరం కలెక్టర్ కార్యాలయం దగ్గర సభ నిర్వహించారు. ఎఐటియుసి నగర కార్యదర్శి చంద్రశేఖర్, సిఐటియు ఓల్డ్ సిటీ కార్యదర్శి విజయ్ అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసలను చేసి పెట్టుబడిదారుల సంపదను పోగు చేయడానికి నరేంద్ర మోడీ 29 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లుగా తెచ్చిందారు. ఇప్పటికే దేశ సంపద మొత్తం బడా పెట్టుబడిదారులు స్వాధీనం చేసుకుంటున్న పరిస్థితి నెలకొందని ఆయన విమర్శించారు. ఒక్క శాతంగా ఉన్న పెట్టుబడిదారులు 23 శాతం లాభాలను సొంతం చేసుకుంటున్నారని, దేశ సంపదలో 40 శాతం బడా పెట్టుబడిదారు చేతుల్లో ఉందని తెలిపారు. కిందిస్థాయి 50 శాతం పేద ప్రజలు ఒక్క శాతం దేశ సంపదను అనుభవిస్తున్నారని అన్నారు. ఒక మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే 2700 కిలో క్యాలరీల శక్తిని తీసుకోవలసి ఉందని, నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక దాన్ని 2320 తగ్గించాడన్నారు. కానీ దేశంలో 2280 కిలో క్యాలరీల శక్తిని మాత్రమే తీసుకుంటున్నట్లు అధ్యయనాలు తెలియజేస్తున్నాయని తెలిపారు. కిందిస్థాయి పేద ప్రజలు కేవలం 1660 కిలో కేలరీల శక్తిని మాత్రమే తీసుకుంటున్నారని అన్నారు. పేదలు మరింత పేదలుగాను ధనవంతులు మరింత ధనవంతులు గాను మారే విధంగా పాలకుల విధానాలు ఉన్నాయని విమర్శించారు. లేబర్ కోడ్లు అమలు అయితే కనీసం సంఘం పెట్టుకునే హక్కు కూడా కోల్పోతామన్నారు. డిమాండ్ నోటీసు ఇవ్వడానికి కూడా అర్హత లేని పరిస్థితి ఏర్పడుతుందని, సామాజిక భద్రత కరువవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్లను రద్దు చేసేంతవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్. మునెప్ప మాట్లాడుతూ నరేంద్ర మోడీ తెచ్చిన లేబర్ కోడ్లు కార్మికులకు తీవ్రమైన నష్టాన్ని కలుగజేస్తున్నాయని అన్నారు. లేబర్ కోట్లను అడ్డుకోవడానికి పోరాటాలు మాత్రమే మార్గమని తెలిపారు. మన రాష్ట్ర ప్రభుత్వం కూడా పని గంటల పెంపు, రాత్రిపూట మహిళలు పని చేయించడానికి నిర్ణయం తీసుకుందని, దీనికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పి.నిర్మల మాట్లాడుతూ స్కీం వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళలను రాత్రిపూట పని చేయించడం సరైన విధానం కాదని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఆశా వర్కర్ల సమస్యల గురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గత నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని అన్నారు. ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి లలిత మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షలాదిమంది శ్రామిక మహిళలు ఈరోజు సమ్మెలో పాల్గొంటున్నారని తెలిపారు. స్కీం వర్కర్లను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని విమర్శించారు.స్కీమ్ వర్కర్ల హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఎఐబిఇఎ రాష్ట్ర నాయకులు నాగరాజు, జనరల్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రఘుబాబు, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు హనుమంతరెడ్డి,ఎల్ఐసి యూనియన్ కార్యదర్శి సునియకుమార్ , బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రామరాజు , మెడికల్ రెప్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కోటేశ్వరరావు, వెంకట్ ప్రసాద్ శర్మ , ఆదినారాయణ, బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నాయకులు రాజశేఖర్ , ఐఎఫ్‌టియు నాయకులు తిరుపాల్, నాగన్న , సిఐటియు నగర కార్యదర్శి సాయిబాబ , ఎఐటియుసి నగర అధ్యక్షులు వెంకటేష్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సుధాకరప్ప, రామకృష్ణ, ఏసు, ఎఐటియుసి నాయకులు రామాంజనేయులు , అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు రేణుకమ్మ, బాలదుర్గమ్మ, ఆశవర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షులు పార్వతమ్మ ,సిఐటియు జిల్లా నాయకులు గోపాల్ నగర నాయకులు, టి రాముడు, రాజశేఖర్, రజక సంఘం నాయకులు జయమ్మ ,శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.


కర్నూలులో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



సమ్మెలో పాల్గొన్న నాయకులు

జర్నలిస్టు సంఘాలు మద్దతు

కేంద్ర కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మెకు జర్నలిస్టు సంఘాలు యునైటెడ్ జర్నలిస్టు పోరం, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మద్దతు తెలిపాయి. యుజెఎఫ్ వ్యవస్థాపక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నీలం సత్యనారాయణ చిన్న రామాంజనేయులు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విద్యాసాగర్ చంద్రమోహన్ జిల్లా గౌరవాధ్యక్షుడు యూసఫ్ ఖాన్, జిల్లా సీనియర్ నాయకులు విజయ్ కుమార్ వరప్రసాద్ ,విజయ్ కరణ్, పరమేష్ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోరంట్లప్ప, ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు డి.హుస్సేన్ నగర అధ్యక్షుడు ఎం.శివశంకర్ పాల్గొన్నారు.


విప్లవ గీతాలు ఆలపిస్తున్న పివిఎం కళాకారులు



సమ్మెలో పాల్గొన్న నాయకులు



సమ్మెలో పాల్గొన్న నాయకులు

సకాలంలో అందని కూలి

-సివిల్‌సప్లయ్ హమాలీల ఆందోళన
-అలసత్వం వహిస్తున్న గోడౌన్ ఇన్చార్జులు
- బిల్లులు చేయడంలో నిర్లక్ష్యం
-రేషన్ డీలర్లకు ముడి పెట్టడం పట్ల ఆగ్రహం



ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సివిల్ సప్లయ్ కార్పొరేషన్ పరిధిలో గోడౌన్లలో రేషన్ సరుకులను దించుతున్న హమాలీలకు కూలీ డబ్బులను సకాలంలో చెల్లించడం లేదని ఆందోళన చెందుతున్నారు. సివిల్‌సప్లయ్ కార్పొరేషన్ గోడౌన్లకు సంబంధించిన ఇన్చార్జులు హమాలీలు చేసిన పనికి సంబంధించిన కూలి డబ్బుల చెల్లింపునకు బిల్లులు పెట్టడంలో అలసత్వం వహిస్తున్నారు. హమాలీలు మాత్రం కూలీ డబ్బులు ఎప్పుడు వస్తాయోనని ఎదురు చూస్తున్నారు. హమాలీలు కూలీ డబ్బుల చెల్లింపును రేషన్ డీలర్లకు ముడి పెట్టడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కర్నూలు జిల్లాలో సివిల్ సప్లమ్ కార్పొరేషన్ పరిధిలో దాదాపుగా ఏడు ఎంఎల్ఎస్ (మండల్ లెవల్ స్టాక్ పాయింట్) గోడౌన్లు ఉన్నాయి. ఈ గోడౌన్ల పరిధిలో దాదాపుగా 270 మంది హమాలీ కార్మికులు పనిచేస్తున్నారు. కర్నూలు ఎంఎల్ఎస్ పాయింట్ పరిధిలోనే రూ.9 లక్షల దాకా బకాయిలు చెల్లించాల్సి ఉంది. గోడౌన్ల నుండి హమాలీలు రేషన్ సరుకులను రేషన్ షాపులకు లిఫ్టింగ్‌చేసి పంపుతుంటారు. ఇప్పుడు హమాలీలు చేస్తున్న పనికి సంబంధించి రేషన్‌షాప్ డీలర్లు తమ వద్ద ఉన్న ఈ పోస్ట్ యంత్రాలలో వేలిముద్ర వేయాల్సి ఉంటుంది. హమాలీని లిఫ్టింగ్ చేసిన పనికి గాను రోజువారీగా ఇన్‌చార్జి చేసిన పనికి సంబంధించిన బిల్లులను తయారు చేయాల్సి ఉంటుంది. దాదాపుగా హమాలీలు రెండు వారాలకు పైగానే పనిచేస్తుంటారు. హమాలీలు చేసిన పనికి సంబంధించిన బిల్లులను వెంటనే సివిల్ సప్లమ్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ కార్యాలయానికి బిల్లులను తయారుచేసి పంపగానే వెంటనే హమాలీల కూలీ డబ్బులు ఆ సంస్థ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు జమ చేస్తారు. రేషన్ షాప్ డీలర్లు అనేకమంది వేలిముద్రలు సరిగా లేకపోవడం మూలంగా కూడా ప్రతి నెల హమాలీ కూలీ డబ్బుల చెల్లింపు ఒక్కో గోడౌన్‌లో దాదాపుగా రూ.20 నుండి రూ.30 వేలకు పైగానే చెల్లింపులు పెండింగులో ఉంటున్నాయి. జులై నెలకు సంబంధించిన రేషన్ సరుకుల లోడింగ్ చేసిన పనికి హమాలీ కూలీ డబ్బులు ఇప్పటి వరకు జమ కాలేదు. కర్నూలు ఎంఎల్ఎస్ పాయింట్ గోడౌన్‌పరిధిలో హమాలీలు చేసిన పనికి సంబంధించి కూలీ డబ్బులు రూ.తొమ్మిది లక్షల పైగానే పెండింగులో ఉన్నాయి. ఇప్పటివరకు కూలి డబ్బులు రాకపోవడం పట్ల హమాలీలు సివిల్ సప్లయ్ కార్పొరేషన్ ఉన్నతాధికారుల వ్యవహార శైలి పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

త్వరగా హమాలి కూలి డబ్బులు చెల్లించాలి

- ఆర్.కృష్ణ , రాష్ట్ర అధ్యక్షుడు సివిల్ సప్లయ్ హమాలీ వర్కర్స్ యూనియన్



ఎంఎల్ఎస్ పాయింటు గోడౌన్‌లో రేషన్ సర్కుల లిఫ్టింగ్ చేసిన పనులకు సంబంధించి కూలీ డబ్బులు త్వరగా చెల్లించాలి. ప్రతి నెల మొదటి వారంలోనే హమాలి కూలి డబ్బులను చెల్లిస్తామని కార్పొరేషన్ ఉన్నతాధికారులు హామీ ఇచ్చారు. అందుకు అనుగుణంగా ఎక్కడా జిల్లాలో హమాలీలకు కూలీల డబ్బులు సకాలంలో చెల్లించడం లేదు. రేషన్ డీలర్లతో తమ కూలి డబ్బుల చెల్లింపునకు ముడి పెట్టకుండా చెల్లించాలి.

బిల్లులు పెట్టడంలో అలసత్వం తగదు

-సోలోమన్ రాజు, కార్యదర్శి బుధవార పేట సివిల్ సప్లయ్ హమాలి వర్కర్స్ యూనియన్



హమాలీలు చేసిన పనికి సంబంధించిన బిల్లులను పెట్టడంలో స్థానికంగా ఉన్న గోడౌన్ ఇన్చార్జులు అలసత్వం వహిస్తున్నారు. దాదాపుగా పది రోజులైనప్పటికీ బిల్లులను పెట్టకపోవడం బాధాకరం. త్వరగా హమాలీల కూలీ డబ్బులు చెల్లించేలా ఉన్నతాధికారులు దృష్టి సారించాలి.

నేడు మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్

- విద్యార్థుల తల్లిదండ్రులకు ఆహ్వాన లేఖలు
- పాఠశాల ప్రగతి నివేదికలు ప్రకటన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలు జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్ ఫీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని నిర్వహించేందుకు విద్యా శాఖ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ఈ మీటింగ్‌కు విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు నేరుగా ఆహ్వానం లేఖలను పంపారు. పాఠశాల సాధించిన ప్రగతి నివేదికలను కూడా ప్రకటన చేయనున్నారు. జిల్లాలో గురువారం మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ చక్కగా నిర్వహించించేందుకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లను చేసింది. ఈ మీటింగ్‌కు ప్రజాప్రతినిధులతో పాటు పాఠశాలల్లో చదివిన పూర్వ విద్యార్థులను ఆహ్వానిస్తున్నారు. మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ పండుగ వాతావరణంలో నిర్వహించాలని పాఠశాలల్లో కళాశాలలో ఏర్పాటు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలను కూడా నిర్వహించనున్నారు. పాఠశాల ప్రాంగణంలో అమ్మ పేరుతో మొక్కల పెంపకం కార్యక్రమాన్ని కూడా చేపడుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు ప్రజాప్రతినిధులు, ఇతర ప్రతినిధులకు అక్కడే మధ్యాహ్న భోజనం కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఫోటోలను తీసి విద్యా శాఖ రూపొందించిన యాప్ లో నమోదు చేయనున్నారు.


ఏడాది పాలన కరపత్రాలు పంపిణీ చేస్తున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత

దూపాడులో గౌరుచరిత ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కల్లూరు అర్బన్ 28వ వార్డు దూపాడు గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కరపత్రాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని, తల్లికి వందనం, దీపం పథకం, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, రైతు సంక్షేమం, యువతకు ఉద్యోగాల కల్పన వంటి కీలక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని తెలిపారు. భవిష్యత్తులో పరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపడుతుందని ఆమె తెలిపారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి మీముందుకు వచ్చానని ఇంకా సమ్యలుంటే తెలాపాలని కోరారు. నాయకులు వాకటి మధేష్, గ్రామ నాయకులు లోకేష్, రవి, బల రాముడు, మహానంది, సురేష్, సొసైటీ చైర్మన్ ఉలిందకొండ ఇవి రమణ, కురువ ధనుంజయ,సల్కాపురం దేవేందర్ రెడ్డి, లక్ష్మీపురం రాధాకష్ణ రెడ్డి, పందిపాడు శేఖర్ చౌదరి, దేవేందర్ రెడ్డి, దొడ్డిపాడు భాష, కరీం,సులేమాన్, ఖాజా మియా, ఇద్దం శ్రీకాంత్, మురళి మోహన్, శేఖర్ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.



బిఎల్‌ఒలకు రెండోరోజు శిక్షణలో కల్లూరు తహశీల్దార్ కె.ఆంజనేయులు

రెండవ బ్యాచ్ బిఎల్ఒలకు శిక్షణ

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

భారత ఎన్నికల సంఘం వారి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా ఎన్నికల అధికారి, 138-పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం ఇఆర్ఒ ఆదేశాల మేరకు పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం బీసీ స్టడీ సర్కిల్ హాలులో రెండో బ్యాచ్ బిఎల్ఒలకు బుధవారం శిక్షణ నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న 50 మంది బిఎల్ఒలకు శిక్షణను ఎఇఆర్ఒ కల్లూరు తహశీల్దార్ కె. ఆంజనేయులు ప్రారంభించారు. శిక్షణ అనంతరం అస్సెస్మెంట్ పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహించి సంబంధిత 50 మంది బిఎల్ఒలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విష్ణుప్రసాద్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ అనురాధ, సూపర్వైజర్లు బిఎల్ఒలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియలో బిఎల్ఒల పాత్ర కీలకం

-కర్నూలు నియోజకవర్గ ఆర్ఒ రవీంద్ర బాబు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మనదేశ ఎన్నికల ప్రక్రియలో బిఎల్ఎఒల పాత్ర చాలా కీలకమైందని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. బుధవారం కర్నూలు నగరపాలక సమావేశ భవనంలో బిఎల్ఒలకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం అధ్వర్యంలో ఇండియన్ ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్‌చే ఎన్నికల నిర్వహణపై బిఎల్ఒలకు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో బిఎల్ఎఒలు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేటి నుంచి ఆరురోజులపాటు బిఎల్ఒలకు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఒక్కో రోజు 50 మంది చొప్పున 258 మందికి శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ అనంతరం 30 మార్కుల పరీక్ష పెట్టి, సర్టిఫికెట్ ఇస్తామన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్‌లు సుబ్బన్న, మంజూరు బాష, ఆర్ఐ రాజు, సినియర్ అసిస్టెంట్ సాదిక్, తదితరులు, పాల్గొన్నారు.



బిఎల్‌ఓల శిక్షణ కార్యక్రమంలో ఆర్‌ఓ ఎస్ రవీంద్రబాబు

సమస్యపై స్పందించిన కోడుమూరు ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గూడూరు

గూడూరు నగర పంచాయతీలోని తెలుగు వీధి అపోలో మెడికల్ షాప్ దగ్గర చిన్నపాటి వర్షం కురవడంతో ఆ ప్రాంతం వర్షపు నీరు చేరుతుంది. అధికారులకు మొర పెట్టుకున్నా స్పందించలేదు. ఈ విషయం మాజీ వైస్ చైర్మన్ రామాంజనేయులు, సృజన్, రేమట వెంకటేష్, కౌన్సిలర్ బుడ్డ బుడ్డంగిలి, వారు స్పందించి కెడిసిసిబి జిల్లా చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ద్వారా కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి దృష్టికి తెచ్చారు. స్పందించి పరిష్కారం చేయాలని గ్రామంలో వర్షాకాలం రావడంతో వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను ఆదేశించారు. రాత్రి రాత్రికే పనులు చేయించి వెంటనే నాకు ఫోన్ చేయాలని ఎమ్మెల్యే చెప్పారు. అక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు ప్రభాకర్ నాయుడు, నాగప్ప యాదవ్ ,మాజీ కౌన్సిలర్ మధు ,పౌలు, స్కూల్ కమిటీ చైర్మన్ కర్ణ, నీటి సంఘం వైస్ చైర్మన్ నాయుడు, బాబు, మద్దిలేటి శీను తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే వచ్చా : ఎమ్మెల్యే

సి బెళగల్ : మీ సమస్యలు పరిష్కరించేందుకే మీ గ్రామానికి వచ్చానని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు. బుధవారం పలుకుదొడ్డిలో కన్వీనర్‌చంద్రశేఖర్, సొసైటీచైర్మన్ చిన్న తిమ్మప్ప, నాయకులు అమరనాథ్, గిడ్డయ్యగౌడ్, ఈరన్న గౌడ్ తదితరుల సమక్షంలో ఇంటింటికి ప్రచారం చేపట్టారు. ఇందులోనే ఏడాది సుపరి పాలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. సమస్యలేమి ఉన్నాపరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సూచించారు.


పలుకుదొడ్డిలో ఎమ్మెల్యే దస్తగిరి ప్రచారం

కార్మిక హక్కులను కాలరాస్తే సహించం

-లేబర్ కోడ్లు ను రద్దు చేయాల్సిందే
-ఉద్యోగ కార్మిక సంఘాల సమ్మెకు సిపిఎం,సిపిఐ మద్దతు

ప్రజాశక్తి-పత్తికొండ

కార్మిక హక్కులను కాలరాస్తే సహించేది లేదని, కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్లును రద్దు చేసేంతవరకు పోరాటం కొనసాగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రామచంద్రయ్య అన్నారు. బుధవారం దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె భాగంగా పత్తికొండ ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ నుండి సిఐటియు, ఎఐటియుసి, ట్రేడ్ యూనియన్, ప్రజాసంఘాలు నాయకులు, కార్యకర్తలు లేబర్ కోడ్లు రద్దు చేయాలి అంటూ నినాదంతో నాలుగు స్తంభాల మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఐటియు మండల కార్యదర్శి గోపాల్ ,ఎఐటియుసి రంగన్న అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో పి రామచంద్రయ్య, డి.గౌస్ దేశాయ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్మికులను, ప్రజానీకాన్ని మోసం చేస్తున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తే సహించేది లేదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కోసం తీసుకొచ్చిన నూతన 4 లేబర్ కోడ్లు ను రద్దుచేసి పోరాడి సాధించుకున్న 44 లేబర్ కోడ్లను కొనసాగించేంతవరకు పోరాటం చేస్తామని అన్నారు. అంగన్వాడి టీచర్లకు కనీస వేతనం ,ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర రావాలంటే స్వామినాథ మిషన్ సిఫార్స్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలను మోసం చేస్తే ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి రాజా సాహెబ్, మండల కమిటీ సభ్యులు దస్తగిరి, రంగారెడ్డి, గంగన్న, సిఐటియు నాయకులు ఎం .రవిచంద్ర, ప్రభాకర్, రామాంజనేయులు, హమాలి నాయకులు రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నరసన్న పాల్గొన్నారు.

వెల్దుర్తి: వెల్దుర్తి తహశీల్దార్ కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు రాజు, ఉపాధ్యక్షులు మారెన్న అధ్యక్షతన నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సమ్మెను ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు నగేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ నీ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పాటలు పాడి కార్మిక శక్తి సంఘటితమవుతే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు

కోడుమూరు రూరల్ : ఎఐటియుసి, సిఐటియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆ సంఘాల మండల కార్యదర్శులు మద్దూరు చిన్న రాముడు. గుజరాతి పెద్ద వీరన్న అధ్యక్షతన కార్మిక చట్టాలను కాపాడాలని కార్మికులపై అక్రమంగా నష్టం కలిగించే నాలుగు లేబర్ నల్ల చట్టాలను రద్దు చేయాలని కార్మికులందరూ సంత మార్కెట్ నుండి 400 మందితో అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ నందు నిరసన కార్యక్రమానికి. జిల్లా కేంద్రం నుండి నేష కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు ఎస్ అబ్దుల్లా మాట్లాడారు. స్థానిక నాయకులు సిపిఐ. సిపిఎం. పార్టీల మండల కార్యదర్శులు బి రాజు. కే రాజు మద్దుతు తెలిపి మాట్లాడారు.

మద్దికేర: మద్దికేరలో అంబేద్కర్ విగ్రహం నుంచి బస్టాండ్ వరకు నాయకులు కార్యకర్తలు ఎర్ర జెండాలు చేబూని ప్రదర్శన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగలో సిఐటియు మండల కార్యదర్శి బురుజుల రాముడు, సిపిఎం మద్దికేర మండల శాఖ కార్యదర్శి కడవల రవికుమార్ మాట్లాడారు.

సి బెళగల్ : సి బెళగల్ మండల కేంద్రంలో ఆశా, అంగన్వాడీ, వెలుగు విఒఎల సమక్షంలో తాలూకా నాయకులు గుంటెన్న, మండల నాయకులు సుంకన్న, రంగన్న, మండల ముఖ్య సలహాదారులు పి వెంకట్ లు సమ్మెలో పాల్గొన్నారు. ఎన్టీఆర్ పార్కు నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ప్రదర్శన చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలిపారు.

గూడూరు: గూడూరు కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడును వెంటనే రద్దు చేయాలని భారీ ఎత్తున ప్రదర్శన చేశారు. సిఐటియు డివిజన్ కార్యదర్శి జె.మోహన్ మాట్లాడారు.

క్రిష్ణగిరి: క్రిష్ణగిరి తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన సభలో సిఐటియు జిల్లా కార్యదర్శి జె.నాగేశ్వరరావు మాట్లాడారు. విఆర్ఎల సంఘం మండల అధ్యక్షులు మాధవ కృష్ణ సంఘం మండల కార్యదర్శి ప్రసాదు, హనుమన్న, గపూర్ ఆశ వర్కర్ల యూనియన్ నుండి సౌమ్య, సాలమ్మ, మధ్యాహ్నం భోజన సంఘం నుండి గురుపాదమ్మ, ఎస్ఎస్ఎ ఉద్యోగుల సంఘం నుండి కృష్ణమూర్తి పురుషోత్తం రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండ బహిరంగసభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయి, వేదికపై సిపిఐ నాయకులు రామచంద్రయ్య


మళ్లీ తాత్కాలిక మరమ్మతులే..!

ప్రజాశక్తి - ఆదోని



ట్యాంకును పరిశీలిస్తున్న అధికారుల బృందంతో ఎమ్మెల్యే

బసాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ సైడ్ వాల్ కుంగిన భాగంలో తొలగించి తాత్కాలిక మరమ్మతులకే నిపుణుల బృందం వత్తాసు పలికింది. సుమారు రూ.2 కోట్లు ఖర్చు కావచ్చని అధికారులకు సూచించారు. బుధవారం విజయవాడ నుంచి వచ్చిన చీఫ్ ఇంజినీర్ బృందంతో కలిసి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బసాపురం ఎస్ఎస్ ట్యాంకుకు శాశ్వత పరిష్కారం చూపుతామని చెప్పారు. బసాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మాణం అత్యంత ఆవశ్యకమని చెప్పారు. ఉన్న ట్యాంకు శక్తివంతంగా పని చేయలేకపోవడం, పట్టణంలో పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చుకోలేకపోవడం, అక్కడక్కడ లీకులు, నీటి నిల్వపై నాణ్యత ప్రతికూల ప్రభావం ఏర్పడడం వల్ల వెంటనే నిర్మించాలని అధికారులు కూడా సూచించారని తెలిపారు. ఐదేళ్ల క్రితం ఒక వాల్ పడిపోయిందని, మళ్లీ ఇప్పుడు ఒక వాల్ పడిపోయిందని, ఎన్నిసార్లు ఇలా దాన్ని మరమ్మతులు చేయడం అసంభవమని తెలిపారు. సాగునీరు ఎలాగో ఇవ్వలేక పోతున్నాం, కనీసం తాగునీరు ఈ విధంగా ఉంటే ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎస్ ట్యాంకును మరమ్మతులు చేసుకొని ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఇంజినీర్ల బృందం మాట్లాడుతూ... సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కుంగిన భాగాలను తొలగించి తాత్కాలికంగా మరమ్మతులు చేయాలని సూచించారు. ప్రజలకు నీటిఎద్దడి తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. సుమారు రూ.2 కోట్లు ఖర్చు కావచ్చని అంచనా వేశామని తెలిపారు. శివ కుమార్ రెడ్డి, ఎం.కేదారేశ్వర్ రెడ్డి, ఎస్ఎస్.సత్యనారాయణ, జగదీష్, రహ్మాన్ రెడ్డి, సతీష్, ఆదోని మున్సిపల్ ఇన్‌ఛార్జి ఎంఈ చలపతి, మున్సిపల్ ఛైర్మన్ లోకేశ్వరి, డీఈ గోవిందప్ప పాల్గొన్నారు.

సబ్ కోర్టు, అడిషనల్ కోర్టు మంజూరు

- ఎమ్మెల్యే డాక్టర్ బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు



స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ

ఎమ్మిగనూరుకు సబ్ కోర్టు, అడిషనల్ కోర్టు మంజూరయిందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. భవనాల నిర్మాణానికి న్యాయవాదులతో కలిసి బుధవారం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ మాట్లాడారు. జ్యుడిషియల్ వ్యవస్థ అత్యంత ముఖ్యమైందని, శాశ్వత భవనాల నిర్మాణానికి మూడు చోట్ల స్థలాలను పరిశీలించినట్లు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అందరికీ అనుకూలంగా ఉండే విధంగా నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నాడు తన తండ్రి మాజీ మంత్రి బీవీ.మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన కోర్టు నేటి వరకు కొనసాగుతోందని గుర్తు చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు రఘురాజు, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున రెడ్డి, సీనియర్ న్యాయవాదులు లక్ష్మీనారాయణ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, న్యాయవాదులు రామకృష్ణ నాయుడు పాల్గొన్నారు.

సమాజ హితమే ప్రజాశక్తి లక్ష్యం

- తహశీల్దార్ రామేశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆస్పరి



మొక్కలు నాటుతున్న అధికారులు

సమాజ హితమే ప్రజాశక్తి లక్ష్యమని తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఆస్పరి బాలుర వసతి గృహంలో మొక్కలు నాటారు. తహశీల్దార్ మాట్లాడుతూ... సామాజిక బాధ్యతగా ప్రజాశక్తి యాజమాన్యం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. మొక్కలు నాటడం వల్ల కాలుష్యాన్ని నివారించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రజా పక్షం అంటూ ప్రజాశక్తి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. నేటి పోటీ ప్రపంచంలో బడా పత్రికలకు పోటీగా ప్రజాశక్తి దినపత్రిక రాణించడం సంతోషకరమన్నారు. డాక్టర్ రఘురామ్ రెడ్డి, ఎపివో రామకృష్ణ, హాస్టల్ వార్డెన్ నాగరాజు, ప్రజాశక్తి డివిజన్ ఇన్‌ఛార్జి చంద్రశేఖర్, టెక్నికల్ అసిస్టెంట్ ప్రకాశ్, విలేకరి మురళీ పాల్గొన్నారు.

'ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రత'

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రత సాధ్యమవుతుందని మున్సిపల్ కమిషనర్ ఎన్.గంగిరెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని మార్కెట్ ఏరియా, గాంధీ నగర్, కర్నూలు బైపాస్ రోడ్డు, కమిటీ రోడ్ ప్రాంతాల్లో పారిశుధ్య పనులు పరిశీలించారు. అలాగే సోమప్ప సర్కిల్‌లోని అన్న క్యాంటీన్‌లో అల్పాహారం పంపిణీని తనిఖీ చేశారు.

కార్మిక చట్టాల నిర్వీర్యం తగదు


- భగ్గుమన్న కార్మిక సంఘాలు - దేశవ్యాప్త సమ్మె జయప్రదం

ప్రజాశక్తి - ఆదోని

పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయడం కేంద్ర ప్రభుత్వానికి తగదంటూ కార్మిక సంఘాలు భగ్గుమన్నాయి. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఎర్రజెండాల చేతబూని నిర్వహించిన ప్రదర్శనతో ఆదోని వీధులు ఎరుపెక్కాయి. బుధవారం పట్టణంలోని అనంత మంగళం స్వామి ఆలయం నుంచి సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తమ కోరికలు న్యాయమైనవంటూ అంగన్వాడీలు, ఆశావర్కర్లు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు అజయ్ బాబు, ఐఎఫ్‌టియు నాయకులు మల్లికార్జున మాట్లాడారు. ప్రభుత్వ సంస్థలను ప్రయివేటీకరించడం వల్ల ఉద్యోగులు నష్టపోతారని తెలిపారు. స్కీంలో పని చేసే కార్మికులకు గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని కోరారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు తిప్పన, గోపాల్, రామాంజనేయులు, వీరారెడ్డి, ఎఐటియుసి నాయకులు వెంకప్ప, ఐఎఫ్‌టియు నాయకులు వెంకప్ప, మణి, నాయకులు ఈరన్న, వీరేష్, లక్ష్మణ్, లింగన్న, అజీమ్ ఖాన్, వీరేష్, కృష్ణమూర్తి, సుదర్శన్, వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, అంగన్వాడీ నాయకులు వెంకటమ్మ, వరలక్ష్మి, సోమక్క, గీత, శారద, జానకి, లక్ష్మి, ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు సుకన్య, లావణ్య, లత, రాజేశ్వరి, ఆటో యూనియన్ నాయకులు హనుమంతు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయం ముందు ఉద్యోగుల యూనియన్ కార్యదర్శి రవిబాబు అధ్యక్షతన నిరసన చేపట్టారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, ఎల్ఐసి యూనియన్ సీనియర్ నాయకులు ప్రకాష్, ఎల్ఐసి ఉద్యోగులు ధర్మరాజు, సురేంద్ర, ప్రభాకర్ రావు పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు**లో ర్యాలీ, తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. సిఐటియు మండల అధ్యక్షులు పి.గోవిందు అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు, బి.రాముడు, ఎస్.బాలరాజు, ఎం.నాగమణి, దావీదు, కె.అనీఫ్, ఎం.సత్తన్న, ఎం.నాగరాజు, సి.హనుమంతు, ఎం.అబ్దుల్లా, అంగన్వాడీ ప్రాజెక్టు కార్యదర్శి బి.గోవర్ధనమ్మ, ఎస్.నాగలక్ష్మి, కె.శైలజ, నాగేశ్వరమ్మ, గ్రేషమ్మ, ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.శివలక్ష్మి, రంగ లక్ష్మి, కృష్ణవేణి, విశాలాక్షి, జె.నాగరాజు, కె.ఇస్మాయిల్, బి.కేశన్న, ఖాజా, రమేష్, ప్రవీణ్, ఆంథోని, షబ్బీర్, తిమ్మప్ప, బాష, నరసయ్య, రాజు పాల్గొన్నారు. **కోసిగి**లో సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మార్కండేయ దేవాలయం నుంచి సబ్ రిజిస్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. రైతుసంఘం మండల కార్యదర్శి వీరేష్ అధ్యక్షత వహించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు, సిఐటియు మండల కార్యదర్శి రాముడు, ఎఐటియుసి మండల నాయకులు గోపాల్, డిహెచ్‌పిఎస్ నాయకులు ఓంకార స్వామి, అంగన్వాడీ నాయకులు హెబ్సిబారాణి, లూసమ్మ, వరలక్ష్మి, సుజాత, ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటమ్మ, సుజాత, నాయకులు అమీర్, వెంకటేష్, చిన్నన్న, మధు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వీరేష్, కెవిపిఎస్ నాయకులు హనుమంతు, బోజప్ప, ఫిలిప్, ప్రకాష్, వ్యకాస నాయకులు నాగేంద్ర పాల్గొన్నారు. **గోనెగండ్ల** ప్రభుత్వాస్పత్రి నుంచి చాంద్ థియేటర్ మీదుగా స్టేట్ బ్యాంకు వరకు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. తిరిగి స్టేట్ బ్యాంకు నుంచి బస్టాండ్‌కు వచ్చి ముందు అరగంట పాటు రాస్తారోకో నిర్వహించారు. రైతు సంఘం మండల కార్యదర్శి నరసింహులు అధ్యక్షత వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎమ్‌డి.ఆనందబాబు, సిఐటియు మండల నాయకులు నబీ రసూల్, కెవిపిఎస్ మండల కార్యదర్శి బి.కరుణాకర్, అంగన్వాడీ యూనియన్ నాయకులు నీరజ, పంచాయతీ కార్మిక సంఘం నాయకులు బతకన్న, ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు అనూష, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కృష్ణ, వేణుగోపాల్ మాట్లాడారు. కార్మికులను దోచుకుని పెట్టుబడిదారులకు ఊడిగం చేయాలని చూస్తే ఇక సహించబోమని హెచ్చరించారు. సిఐటియు నాయకులు ఈరన్న గౌడ్, మునెప్ప, రాఘవేంద్ర, హనుమంతు, కెవిపిఎస్ మండల అధ్యక్షులు మాదన్న, సిఐటియు నాయకులు మైమూన్, పుష్ప, వరలక్ష్మి, వెంకటేశ్వరమ్మ, సుశాంతి, సుజాత, వరలక్ష్మి, రత్నమ్మ, పద్మావతి, యశోదమ్మ, లక్ష్మి, జైనాబీ, నాగలక్ష్మి, మల్లేశ్వరి, ప్రమీల, వేదవతితో పాటు మరో 150 మంది కార్మికులు పాల్గొన్నారు. **దేవనకొండ**లో అంగన్వాడీ, ఆశా, హమాలీ, ఆటో, రైతు, వ్యవసాయ కూలీలతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఎఐటియుసి, సిఐటియు జిల్లా నాయకులు ఎం.నరసరావు, ఎం.అశోక్ అధ్యక్షత వహించారు. ఆర్‌టిసి బస్టాండ్ వద్ద దాదాపు గంటసేపు రాస్తారోకో చేపట్టారు. వ్యకాస జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మద్దిలేటి శెట్టి, ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.తిమ్మయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, ప్రజా సంఘాల నాయకులు శ్రీదేవి, తులసమ్మ, నాగవేణి, అనిత, బడే సాహెబ్, రఫీ, గోపాల్, గంగన్న, వీరాస్వామి, రామాంజి, బజారి, గాజుల శ్రీనివాసులు, కోదండ, హనుమప్ప, సుబ్బయ్య శెట్టి, యూసుఫ్ బాషా, మహబూబ్ బాషా, సూరి, నాగేష్, పాండు, రాయుడు, నాగేంద్ర, శ్రీనివాసులు, జ్యోతిలక్ష్మి, లక్ష్మీదేవి, మంగమ్మ, వీరేంద్ర, బడే సాబ్, సుధాకర్, పురుషోత్తం పాల్గొన్నారు. **నందవరం**లో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్మిక, కర్షక నాయకులు బస్టాండ్‌లో మానవహారం ఏర్పాటు చేశారు. ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయం చేరుకుని, నిరసన చేపట్టారు. సిఐటియు జిల్లా నాయకులు గురుశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప, పిఎస్‌యు నాయకులు సురేష్ మాట్లాడారు. ఆశా వర్కర్స్ మండల అధ్యక్షులు శారద, అంగన్వాడీ యూనియన్ అధ్యక్షులు అరుణ అధ్యక్షత వహించారు. అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి పద్మ, తులసి, ఆశా వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మంజుల, వ్యకాస మండల కార్యదర్శి స్వామిదాస్, కెవిపిఎస్ నాయకులు నరసింహులు, రైతు సంఘం మండల కార్యదర్శి దేవపుత్ర, విఆర్‌ఎల సంఘం నాయకులు కోదండం, విఆర్‌ఎ తిమోతి, బజారి పాల్గొన్నారు. **చిప్పగిరి** బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేపట్టారు. అంగన్వాడీ మండల అధ్యక్షులు బాల రంగమ్మ అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి.హనుమంతు, అంగన్వాడీ మండల అధ్యక్షులు బాలరంగమ్మ, ఆశావర్కర్స్ మండల అధ్యక్షులు కవిత, సిఐటియు నాయకులు విఠల్, గోపాల్ పాల్గొన్నారు. **(మంత్రాలయం)** పెద్దకడబూరులో సిఐటియు, ఎఐటియుసి, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో బస్టాండ్ నుంచి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆదోని రహదారిపై బైఠాయించి దాదాపు రెండు గంటలపాటు రాస్తారోకో నిర్వహించారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న, సిఐటియు నాయకులు తిక్కన్న, ఈరన్న, శ్రీనివాసులు, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి దేవదాసు, అంగన్వాడీ యూనియన్ నాయకులు జయమ్మ, చిట్టెమ్మ, సుకన్య, థెరిస్సమ్మ, ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు ఇందిరమ్మ, రైతుసంఘం నాయకులు పరమేష్, ఓబులేసు, పెద్దయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు విల్సన్, ఎఐటియుసి నాయకులు వీరేష్, చంద్ర, ఎఐవైఎఫ్ నాయకులు రాజు పాల్గొన్నారు. **ఆలూరు**లో సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో సమ్మె విజయవంతమైంది. ఆలూరు గెస్ట్ హౌస్ నుంచి అంబేద్కర్ కూడలి, ప్రధాన రహదారి గుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా అంగన్వాడీ, ఆశా, పంచాయతీ, స్వచ్ఛభారత్, విఆర్ఎ, ఆటో, స్కావెంజర్స్, గోడౌన్, బజారి హమాలీ, మధ్యాహ్న భోజనం కార్మికులు నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు గెస్ట్ హౌస్ వద్ద సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి.నారాయణ స్వామి, ఎఐటియుసి నాయకులు రామాంజినేయులు, రంగన్న మాట్లాడారు. కార్మికుల సమ్మెకు సిపిఎం, సిపిఐ, ఐద్వా, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, రైతుసంఘం మద్దతు తెలిపాయి. సిపిఎం నాయకులు షాకీర్, సిపిఐ నాయకులు భూపేష్ పాల్గొన్నారు. **కౌతాళం**లో సిఐటియు కార్యాలయం నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారం ఏర్పాటు చేశారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు విజయలక్ష్మి, ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు జయలక్ష్మి అధ్యక్షత వహించారు. రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.మల్లయ్య, రైతు కూలీ సంఘం నాయకులు జగదీష్, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు వీరేష్, సిపిఎం మండల కన్వీనర్ బి.ఈరన్న, అంగన్వాడీలు విజయలక్ష్మి, రాధా, దీప్తి, రోజ్ మేరీ, రత్నమ్మ, ఆయాలు చామండి, ఈరమ్మ, ఆశాలు జయలక్ష్మి, లక్ష్మి, జె.ఈరమ్మ, కృష్ణవేణి, దీనమ్మ, ఆటో కార్మికులు నాగరాజు, ఈరన్న, రమేష్, గ్రామ సేవకులు ఉరుకుందు, నాగరాజు, పంచాయతీ వర్కర్స్ వెంకటస్వామి, కెవిపిఎస్ కార్యకర్తలు చిన్న మారయ్య, దావీదు, రైతు కూలీ సంఘం నాయకులు జగదీష్, నాగేంద్రప్ప, రమేష్ పాల్గొన్నారు. **ఆస్పరి**లో సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో కూరగాయల మార్కెట్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేపట్టారు. ఎఐటియుసి తాలూకా అధ్యక్షులు కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు నాగేంద్రయ్య, సిపిఎం మండల కార్యదర్శి బాలకృష్ణ, సిఐటియు మండల అధ్యక్షులు రామాంజినేయులు, రైతుసంఘం మండల కార్యదర్శి రంగస్వామి, సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, ఎఐటియుసి మండల అధ్యక్షులు చంద్రశేఖర్, అంగన్వాడీ యూనియన్ మండల అధ్యక్షులు విశ్వకుమారి, అంగన్వాడి వర్కర్స్ అసోసియేషన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రత్నమ్మ, ప్రమీల, నాగమణి, ముంతాజ్, ఆశావర్కర్స్ రాజేశ్వరి, మహేశ్వరి, రాధమ్మ, దస్తగిరమ్మ, రైతు సంఘం నాయకులు ఉరుకుందప్ప పాల్గొన్నారు. **హాలహర్వి** బస్టాండ్ దగ్గర కార్మికులు, ఉద్యోగులు సమ్మెకు మద్దతుగా నినాదాలు చేశారు. సిఐటియు మండల కార్యదర్శి కృష్ణ, ఆశావర్కర్లు సుజాతమ్మ, రత్నమ్మ, స్కావెంజర్ గుండమ్మ, ఆశావర్కర్ విజయలక్ష్మి, రైతు సంఘం నాయకులు ధనుంజయ్, హమాలీ నాయకులు వీరేష్, స్వచ్ఛభారత్ కార్మికులు హేమాద్రి, ప్రేమాజ్ పాల్గొన్నారు. **మంత్రాలయం** మండలంలోని అంగన్వాడీలు, ఆశా, పంచాయతీ కార్మికులు, కెవిపిఎస్, రైతులు, వివిధ ప్రజా సంఘాలు భారీ ఎత్తున ర్యాలీ చేపట్టారు. ఐసిడిఎస్ కార్యాలయం నుంచి పంచాయతీ కార్యాలయం వరకు, అక్కడి నుంచి తహశీల్దార్ కార్యాలయం చేరకుని ధర్నా నిర్వహించారు. తహశీల్దార్ కె.రమాదేవికి వినతిపత్రం అందజేశారు. సిపిఎం మండల కార్యదర్శి హెచ్.జయరాజు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్ యాదవ్, సిఐటియు మండల కార్యదర్శి టి.భీమేశ్వరి, సిఐటియు నాయకులు టి.ప్రాణేష్, టి.లక్ష్మన్న, రైతుసంఘం నాయకులు ఎస్.వీరేష్, అంగనవాడీలు విశాలాక్షి, ప్రమీల, శ్వేత, స్వప్న, ఆశావర్కర్స్ రంగమ్మ, సుజాత, పుష్ప, రాజమ్మ, పంచాయతీ కార్మికులు ప్రకాశం, ప్రసంగి, ఇజ్రాయేలు, ఆంథోనమ్మ, కెవిపిఎస్ నాయకులు ఎలీషా, దేవ పుత్ర, బి.అనిల్, ఎఐవైఎఫ్ నాయకులు ఎం.రాజు పాల్గొన్నారు. **హోళగుంద** లోని అంబేద్కర్ విగ్రహం నుంచి వాల్మీకి సర్కిల్ మీదుగా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. రైతుసంఘం మండల కార్యదర్శులు వెంకటేష్, మారెప్ప, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు రామాంజినేయులు, సవారప్ప, సిఐటియు, ఎఐటియుసి మండల కార్యదర్శులు నాగరాజు, రంగన్న, మునిస్వామి, మల్లయ్య, మహాలక్ష్మి, సలోమి, రవి పాల్గొన్నారు.



ఆదోనిలో ఎల్ఐసి కార్యాలయం ముందు...



ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న నాయకులు



చిప్పగిరిలో



కోసిగిలో...



గోనెగండ్లలో



ఆలూరులో



దేవనకొండలో



నందవరంలో



పెద్దకడబూరులో

గడప గడపకు వెళ్లాల్సిందే..!


- టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి

ప్రజాశక్తి - హోళగుంద



హోళగుందలో మాట్లాడుతున్న ఎంపీ నాగరాజు

కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను గడప గడపకు వెళ్లి ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత టిడిపి నాయకులు, కార్యకర్తలకు ఉందని టిడిపి నాయకులు తెలిపారు. బుధవారం హోళగుందలో సుపరిపాలనలో తొలిఅడుగు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కా రెడ్డి, ఎంపీ బస్తిపాటి నాగరాజు, నియోజకవర్గ పరిశీలకులు పూల నాగరాజు, టిడిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు శివ నారాయణ యాదవ్, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ ఛైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ మాట్లాడారు. ఏడాది కాలంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. సంక్షేమ పథకాల అమలు, కీలక ప్రాజెక్టుల వివరాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేయాలన్నారు. **హాలహర్వి** మండలం క్షేత్ర గుడి ఆంజనేయ స్వామి కల్యాణ మండపంలో 'సుపరిపాలన తొలి అడుగు' టిడిపి మండల కన్వీనర్ సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజు, సుపరిపాలన తొలి అడుగు ప్రోగ్రాం కోఆర్డినేటర్లు ఆర్‌టిసి రీజనల్ ఛైర్మన్ పూల నాగరాజు, టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి మాట్లాడారు. రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ ఛైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, జిల్లా అధికార ప్రతినిధి కృష్ణమ నాయుడు, రమేష్, క్లస్టర్ ఇన్‌ఛార్జీ పాల్ రెడ్డి పాల్గొన్నారు.



హాలహర్విలో కార్యకర్తల నుంచి వినతులు స్వీకరిస్తున్న నాయకులు

బాబు మోసం గ్యారంటీపై వివరించాలి

- వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్వీ.మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

'చంద్రబాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ' పేరుతో క్యూర్ కోడ్ ద్వారా మండల స్థాయి నాయకులు గ్రామాల్లో పర్యటించి ముఖ్యమంత్రి చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరించాలని వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్వీ.మోహన్ రెడ్డి కోరారు. బుధవారం మండలంలోని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి స్వగ్రామమైన రాంపురం రామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద ఎమ్మెల్యే అధ్యక్షతన వైసిపి మండల అధ్యక్షులు జి.భీమారెడ్డి నేతృత్వంలో సమావేశం నిర్వహించారు. ముందుగా కీర్తిశేషులు డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏడాది పూర్తయినా అభివృద్ధి, సంక్షేమం శూన్యమని, కూటమి పాలనలో అంతా చీకట్లు కమ్ముకున్నాయని విమర్శించారు. అనంతరం చంద్రబాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ పేరుతో క్యూర్ కోడ్ గోడపత్రికలను విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మాట్లాడారు. రాంపురం రెడ్డి సోదరుల జీవితం ప్రజా సేవ కే అంకితమని తెలిపారు. ప్రస్తుతం వైసిపి నాయకులను, కార్యకర్తలను పోలీసులు అక్రమ కేసులు పెట్టినా, వేధింపులకు గురి చేసినా గుర్తుంచుకుంటామని చెప్పారు. నియోజకవర్గ ప్రజలకు తాను, తన సోదరులు వై.సీతారామిరెడ్డి, కుమారులు వై.ప్రదీప్ రెడ్డి, ధరణీధర్ రెడ్డి అందుబాటులో ఉంటారని తెలిపారు. వైసిపి జిల్లా మహిళా అధ్యక్షులు శశికళ పాల్గొన్నారు.

ఆస్పరి : బాబు ష్యూరిటీ.. వెన్ను పోటు గ్యారంటీ అంటూ ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి ఎద్దేవా చేశారు. ఆస్పరిలోని ఓ ఫ్యాంక్షన్ హాలులో వైసిపి మండల కన్వీనర్ బసవరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్నికల ముందు హామీలిచ్చి గద్దెనెక్కిన తర్వాత అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట అని విమర్శించారు. అధికారంలోకి రాగానే వైసిపి మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు, కార్యకర్తలపై దాడులు, కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశామని గొప్పలు చెప్పుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అందించిన పథకాలకే పేర్లు మార్చారని చెప్పారు. చంద్రబాబు చేస్తున్న మోసాలను వాడవాడకు వెళ్లి వివరించాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. అనంతరం బాబు ష్యూరిటీ.. వెన్నుపోటు గ్యారంటీ కరపత్రాలను విడుదల చేశారు. జడ్‌పిటిసి దొరబాబు, సొసైటీ మాజీ ఛైర్మన్ గోవర్ధన్, మండల మాజీ కన్వీనర్ రామాంజనేయులు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుడిసె మహానంది, పంచాయతీ రాజ్ జిల్లా జనరల్ జాయింట్ సెక్రటరీ హరికృష్ణ, జిల్లా యూత్ వింగ్ కార్యదర్శి మసాలా ప్రకాష్, ఆలూరు తాలూకా యూత్ వింగ్ అధ్యక్షులు అశోక్, ఎంపిటిసి రాధాకృష్ణ, సర్పంచి వెంకటేష్, నాయకులు దత్తాత్రేయ రెడ్డి, నాయుడు, మనోహర్ రెడ్డి, శివారెడ్డి, చిన్నాయప్ప, ప్రకాష్, తిమ్మప్ప, బద్రి, వేణు, లక్ష్మీనారాయణ, శివానంద, రాజశేఖర్, కౌలుట్లయ్య, రాజన్న గౌడ్, లక్ష్మన్న, శివ, రాజన్న పాల్గొన్నారు.



మంత్రాలయంలో మాట్లాడుతున్న ఎస్వీ.మోహన్ రెడ్డి



ఆస్పరిలో కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

విద్య, ఉపాధి కోసం ఉద్యమం

- 11, 12న జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- డివైఎఫ్ఐ అధ్యక్షులు రాఘవేంద్ర

ప్రజాశక్తి- దేవనకొండ

అందరికీ విద్య, ఉపాధి కోసం ఐక్యంగా ఉద్యమిద్దామని, బూటకపు హామీలతో గద్దెనెక్కిన ప్రభుత్వాల వైఖరిపై యువత పోరాటాలకు సిద్ధంగా ఉండాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర కోరారు. బుధవారం స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షులు ఎన్.పెదరాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర, సిఐటియు మండల కార్యదర్శి అశోక్, రైతు సంఘం జిల్లా నాయకులు సూరి మాట్లాడారు. దేశంలో యువతను కూడగట్టి విద్య, ఉపాధి, మౌలిక సదుపాయాలపై ఉద్యమిస్తున్నట్లు తెలిపారు. స్థానికంగా ప్రభుత్వమే పరిశ్రమలు ఏర్పాటు చేసి చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈనెల 11, 12న చేపట్టే డివైఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. డివైఎఫ్ఐ మండల కమిటీని 15 మందితో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మహేంద్ర, కార్యదర్శిగా శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా కోటకొండ బిన్నేల, మహేష్, రాయుడు, నాగేంద్ర, సహాయ కార్యదర్శులుగా చిన్న వీరేంద్ర నాయుడు, ముత్యాల రాజు, కిరణ్, కోశాధికారిగా అనిల్, మరో 8 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. రాజు, రాజా, రాము, మాబాష పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

హామీ నెరవేర్చిన ఎమ్మెల్యే : టిడిపి

ప్రజాశక్తి - నందవరం

నందవరం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు ఎమ్మెల్యే బీవీ ఇచ్చిన మాట నెరవేర్చారని జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ పుష్పావతి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడారు. ఈనెల 4న 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ హైస్కూల్‌ను ఎమ్మెల్యే బీవీ సందర్శించారని తెలిపారు. ఆరోజు నీటి సమస్యపై విద్యార్థులు ఎమ్మెల్యే బీవీ దృష్టికి తెచ్చారని, సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం పాఠశాల ఆవరణలో ఆయన ఆదేశాల మేరకు బోరు వేయించి సమస్యను పరిష్కరించామని తెలిపారు. గ్రామ అధ్యక్షులు భీమ శేఖర్, పాఠశాల ఛైర్మన్ కొండన్న, ప్రధానోపాధ్యాయులు రహమాన్ బాషా, బోయ వీరేష్, దేవల గోపీనాథ్, గోపాల్, మోహన్, వీరేష్ పాల్గొన్నారు.



బోరు వేయిస్తున్న నాయకులు

మహారాజా శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో
I.P.No. 10/2025
కమ్మరి మహాలక్ష్మి. ...అర్జీదారు
వర్సెస్
పై ఇంటి ఉప్పర వెంకమ్మ మరియు ఇతరులు
...రెస్పాండెంట్లు
కర్నూలు జిల్లా ప్రజలకు తెలియజేయడము ఏమనగా పై ఐపిలో అర్జీదారు అయినా కమ్మరి మహాలక్ష్మి భర్త శ్రీహరి వయసు 44 సంవత్సరాలు ఇంటి నెంబరు 77-124-17-1-1 భగవాన్ నగర్ దగ్గర, శాంతినికేతన్ స్కూల్, కర్నూలు అను ఆమె దివాలా దారుగా తీర్మానించమని దివాలా అర్జీ (I.P) దాఖలు చేసింది. ఇందుపైన ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న 15-07-2025 తేదీన ఉదయం 10:30 గంటలకు పైకోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)
బి.వెంకటేశ్వర్లు,
అర్జీదారుపరం అడ్వకేటు,
కర్నూలు

IN THE COURT OF SUBORDINATE JUDGE AT AMBATTUR
O.S. NO. 182 OF 2023
M/s. iOPEX Technologies Pvt Ltd,. Rep By its Senior HR Executive, L. Aravind Raj S/o. Loganathan, AmBIT IT Park, No.32, Ambattur Industrial Estate, 2nd Mani Road, Ambattur, Chennai -600 058.
...Plaintiff
VS
Mr. Bannur Sivakrishna, (Employee ID.5209), S/o. Bannur Rajasekhar, No. 50-760-A-126-A, Gayathri Estates, Kurnool-518002. Andhra Pradesh.
...Defendant
To,
Mr. Bannur Sivakrishna, (Employee ID.5209), S/o.. Bannur Rajasekhar, No. 50-760-A-126-A, Gayathri Estates, Kurnool, Andhra Pradesh-518 002.
NOTICE
Take notice that the above suit O.S. NO. 182 OF 2023 filed by plaintiff against you and came up for hearing on 23.04.2025 before the Hon'ble Subordinate Judge At Ambattur and the Hon'ble Judge directed to effect Paper Publication to the summon to you returnable by 22.07.2025. Please take notice that the above suit is posted on 22.07.2025 for your appearance at 10.30 a.m. before the Hon'ble Subordinate Judge At Ambattur either in person or through your counsel, failing which the matter will be decided in your absences.
M/s. S. SARAVANAN
(ADVOCATE)

IN THE COURT OF THE CIVIL JUDGE:: ADONI
(SENIOR DIVISION)
I.P. No.08 /2025
Between :
Mondem Ranganna. ...Petitioner
-Vs-
1. Eduru Sreenivasulu.
2. R. Chinna Obulesu
3. Kindinti Shankar
4. Pullasari Chenna Ranganna
5. Kuruva Bedaka Sudharshana
6. Chakali Obulesu,
7. Mondem Venkataramudu
8. Kummara Prasad
9. Vadde Rangamuni
10. Boya Giri. ...Respondents
GENERAL NOTICE
Whereas the above name petitioner filed petitioner U/Sec x (2) R/w 13 of provincial insolvency act to declare the petitioner as insolvent. Hence anybody wants any objections with regard to the above petition are hereby appear before this court on 15.07.2025 at 10:30 AM and file objections if any otherwise the petition will be decided on merits.
(By Court Order)
A.MYRAMUDU,
A. PAVAN SINGH,
Advocates,
Adoni. Mobile : 9948374767


ఆస్పత్రిలో బాధితుని పరామర్శిస్తున్న నాయకులు

దళితునిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి - ఆదోని

కౌతాళం మండలం కుంటనహాళ్ గ్రామంలో దళితులు కృష్ణయ్య, గోవర్ధన్‌పై దాడి చేసిన గౌస్, అతని కుటుంబ సభ్యులపై అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కెవిపిఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మునిస్వామి, బి.తిక్కప్ప డిమాండ్ చేశారు. దాడికి గురై ఆదోని ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న కృష్ణయ్యను బుధవారం కెవిపిఎస్ ప్రతినిధి బృందం పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బతుకుదెరువు కోసం బళ్లారికి వెళ్లి అక్కడే నివాసం ఉంటూ తన తమ్ముడి అవసరం కోసం డబ్బులు ఇచ్చేందుకు కుంటనహాళ్‌కు వచ్చిన కృష్ణయ్య దారిలో వెళ్తుండగా అడ్డగించి 'ఏ ఊరు రా నీది' అంటూ గౌస్ విచక్షణారహితంగా దాడి చేశారన్నారు. 'నా అన్నను ఎందుకు కొట్టార'ని అడిగేందుకు ఇంటి దగ్గరికి వెళ్లిన గోవర్ధన్‌పైనా గౌస్‌తో పాటు అతని కుటుంబ సభ్యులు కలిసి దాడి చేశారని తెలిపారు. ఘటన జరిగి రెండు రోజులైనా కేసు నమోదు చేయకపోవడం దారుణమని, గౌస్ అతని కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ మండల నాయకులు లక్ష్మణ్, తాయన్న, వెంకటేష్, నాగప్ప, అయ్యన్న, గర్జప్ప ఉన్నారు.

కష్టపడే వారికి సముచిత స్థానం : ఎమ్మెల్యే


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ప్రకాష్, హరికృష్ణ

ప్రజాశక్తి - ఆస్పరి

కష్టపడే వారికి వైసిపిలో సముచిత స్థానం ఉంటుందని ఎమ్మెల్యే బి.విరుపాక్షి తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ' సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. జిల్లా యూత్ వింగ్ కార్యదర్శి మసాలా ప్రకాష్, జిల్లా పంచాయతీ రాజ్ జనరల్ సెక్రటరీ, చిన్న హోతూరు సర్పంచి హరికృష్ణలు ఎమ్మెల్యేను శాలువా, గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తమను గుర్తించి జిల్లాస్థాయిలో అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. తమపై నమ్మకం ఉంచి ఇచ్చిన ఈ బాధ్యతను వమ్ము చేయకుండా ఎమ్మెల్యే అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను గ్రామాల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ఎండగడతామన్నారు.

'మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం'

ప్రజాశక్తి - ఆదోని

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు అండగా ఉంటామని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం గౌరవాధ్యక్షులు చిన్న రంగస్వామి తెలిపారు. బుధవారం ఇంద్ర నగర్‌లో మృతుల కుటుంబ సభ్యులకు రూ.80 వేల నగదు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతనెల శ్రీశైలం వెళ్లి వస్తున్న ఆదోని ఇంద్ర నగర్‌కు చెందిన నలుగురు నాయీ బ్రాహ్మణులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారన్నారు. టిటిడి బోర్డు మెంబర్, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు వైద్యం శాంతారామ్, ఉమ్మడి కర్నూలు జిల్లా నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పకీవీటి విజయ్ కుమార్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మురళీ నాయుడు, గుంటూరు జిల్లా నాయీ బ్రాహ్మణ నాయకుడు వంగపాటి వాసు, పసుపుల శ్రీనివాసులు, ఆళ్లగడ్డ బాలు, ఎమ్మిగనూరు రాజన్న, ఆదోని పట్టణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గౌడ్ ఈరన్న, ప్రధాన కార్యదర్శి వడ్డేమాన్ ఈరన్నలు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.


ఆర్థిక సాయం అందిస్తున్న నాయకులు

బాలికల వసతిగృహం ఏర్పాటు చేయాలి

- డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి- ఆలూరు

ఆలూరులో బీసీ సంక్షేమ (ప్రీ మెట్రిక్) బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు కోరారు. బుధవారం కర్నూలు ఎంపీ నాగరాజు, టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు బసవరాజు మాట్లాడారు. వలసలకు నిలయంగా మారిన ఆలూరులో బీసీ (ప్రీ మెట్రిక్) బాలికల సంక్షేమ వసతి గృహం లేక చాలా ఏళ్ల నుంచి 5వ తరగతి వరకే చదివి బాలికలు మధ్యలోనే ఆపేస్తున్నారని తెలిపారు. ఎస్ఎఫ్ఐగా హాలహర్వి, చిప్పగిరి, హోళగుంద, ఆస్పరి, దేవనకొండ మండల, గ్రామీణ ప్రాంతాల్లో సర్వే చేసినట్లు చెప్పారు. కేవలం వసతి గృహం లేకపోవడం వల్లనే పిల్లలను చదివించుకోలేకపోతున్నామని చాలామంది విద్యార్థినుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వలస వెళ్తే పిల్లలను ఎక్కడ ఉంచి చదివంచాలో అర్థం కావడం లేదని.. ప్రస్తుత సమాజంలో చదువుల కోసం పాఠశాలకు వెళ్లి వచ్చే క్రమంలో పిల్లకు ఏదైన జరుగుతుందేమోనని భయాందోళనకు గురవుతున్నారని చెప్పారు. అందుకే చదువులను మధ్యలోనే ఆపేసి దూర ప్రాంతాలకు వలసలు తీసుకెళ్తున్నారని తెలిపారు. అదనపు భవనాల కోసం, వసతి గృహం అభివృద్ధికి నిధులు కేటాయించాలని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆలూరులో బీసీ బాలికల సంక్షేమ వసతిగృహం ఏర్పాటు చేయాలని కోరారు. డివైఎఫ్ఐ ప్రాంతీయ అధ్యక్షులు గోవర్ధన్, ఉపాధ్యక్షులు ఎర్రిస్వామి, ఎస్ఎఫ్ఐ నాయకులు సుధాకర్ పాల్గొన్నారు.


ఎంపీకి డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ వినతి



మాట్లాడుతున్న తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి

పారదర్శకంగా ఓటరు జాబితా

- తహశీల్దార్ రామేశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆస్పరి

ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించడంలో బిఎల్ఒలు కీలకమని తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆస్పరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బిఎల్ఒలకు ఫారం 6, 7, 8 ఎలా పూర్తి చేయాలో, ఓటరు జాబితా తయారీ వంటి వాటిపై చిప్పగిరి విఆర్ఒ చంద్ర నాయక్ ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఓటరు నమోదు, పోలింగ్ కేంద్రాల నిర్వహణలో బిఎల్ఒలు బాధ్యత వహించాలని తెలిపారు. మార్పులు, చేర్పుల విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. బిఎల్ఒ యాప్ నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ దీప, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ భీమేష్, సీనియర్ అసిస్టెంట్ రంగస్వామి పాల్గొన్నారు.

కెజిబివికి మైక్ సెట్ విరాళం

ప్రజాశక్తి - కౌతాళం

కౌతాళంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి బుధవారం దాత మైక్, సామగ్రిని విరాళంగా అందించారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయ ఉప ప్రధాన అర్చకులు మహాదేవ స్వామి తనవంతుగా దాదాపు రూ.25 వేల విలువైన మైక్ సామగ్రిని పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారి పుష్పలతకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాల అభివృద్ధికి తన వంతుగా ఈ సహాయం అందించినట్లు తెలిపారు. అనంతరం దాతను పాఠశాల ఉపాధ్యాయులు శాలువా, పూలమాలలు వేసి సన్మానించారు. పాఠశాల ప్రిన్సిపల్ పుష్పలత పాల్గొన్నారు.


విరాళం అందజేస్తున్న దాతలు

150 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ : ఎఒ


యూరియాను పంపిణీ చేస్తున్న ఎఒ సరిత

ప్రజాశక్తి - నందవరం

మండలంలోని రైతులకు ఇప్పటివరకు 150 మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేసినట్లు ఎఒ సరిత తెలిపారు. బుధవారం పూలచింత గ్రామంలో రైతులకు టిడిపి నాయకులు బండెప్ప స్వామి సమక్షంలో యూరియా పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ... మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో అన్నదాత సుఖీభవ పథకం రైతుల అర్హత జబితాను ప్రదర్శించినట్లు చెప్పారు. ఇప్పటి వరకు మండల రైతులకు యూరియా కొరత లేకుండా అందించామని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ రైతుల అవసరాల మేరకు రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ చేస్తామని చెప్పారు.

డిప్యూటీ ఎంపిడిఒ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- దేవనకొండ


డిప్యూటీ ఎంపిడిఒకు ఆహ్వానం పలుకుతున్న కార్యదర్శులు

దేవనకొండ మండల పరిషత్ కార్యాలయానికి డిప్యూటీ ఎంపిడిఒగా గోపాల్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు ఆయనను శాలువాతో సన్మానించి ఆహ్వానం పలికారు. ఆదోని పంచాయతీరాజ్ శాఖలో పని చేస్తూ ప్రమోషన్‌పై దేవనకొండకు డిప్యూటీ ఎంపిడిఒగా వచ్చారు.

'ఎఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి'

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

నిరంతరం ప్రజల ఆరోగ్యం కోసం పాటుపడుతున్న తమ సమస్యలు పరిష్కరించాలని ఎఎన్ఎంలు పుష్పలత, జయమ్మ, జి.లక్ష్మి కోరారు. బుధవారం తహశీల్దార్ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ... ఎఎన్ఎం ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందజేశామని తెలిపారు.



తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎఎన్ఎంలు

సమిష్టి ప్రణాళికతో పంచాయతీల అభివృద్ధి

- ఎంపిడిఒ మణి మంజరి

ప్రజాశక్తి - గోనెగండ్ల

సమిష్టి ప్రణాళికలతోనే పంచాయతీలను అభివృద్ధి చేసుకోవాలని ఎంపిడిఒ మణిమంజరి తెలిపారు. బుధవారం గోనెగండ్లలోని మండల పరిషత్ సమావేశ భవనంలో పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక 2025-26 కార్యాచరణపై మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పంచాయతీల్లో ప్రధానంగా తాగునీరు, రోడ్లు, పారిశుధ్యం మురుగునీటి పారుదల, విద్యుద్దీపాలు, ప్రజారోగ్యం అంశాలపై సమిష్టిగా చర్చించుకుని ఇబ్బందులు లేకుండా పంచాయతీలను సమిష్టి కృషి ద్వారా అభివృద్ధి చేసుకోవాలన్నారు. డిప్యూటీ ఎంపిడిఒ అనంతశయన, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రంగ రవళి, పిఆర్ ఏఈ శివశంకర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. **చిప్పగిరి** మండల కార్యాలయంలో పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక 2025-26 కార్యాచరణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఒ అల్లా బకాష్, తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్, డిప్యూటీ ఎంపిడిఒ బాలన్న, పరిపాలన అధికారి శ్రీనివాసులు, ఏపీవో జుబేర్ అహ్మద్, సూపర్‌వైజర్ వీరమ్మ, ఎపిఎం శివయ్య పాల్గొన్నారు.


గోనెగండ్లలో మాట్లాడుతున్న ఎంపిడిఒ



నేడు మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ : ప్రిన్సిపల్ శైలజ

ప్రజాశక్తి - నందవరం



కెజిబివిలో గురువారం జరిగే పేరెంట్స్, టీచర్స్ మీటింగుకు విద్యార్థుల తల్లిదండ్రులు తరలి రావాలని ప్రిన్సిపల్ శైలజ కోరారు. బుధవారం ఆమె మాట్లాడారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతంగా నిర్వహించాలని కోరారు. సమావేశానికి ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు తెలిపారు.

ఆగస్టు 3న బహుజన ప్రజాప్రతినిధుల సన్మానం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఆగస్టు 3న బహుజన ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమం అనంతపురంలో నిర్వహిస్తున్నామని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజా సంఘాలతో పాటు విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. బుధవారం కర్నూలు పూలే భవనంలో సన్మాన కార్యక్రమం కరపత్రాల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఐక్యవేదిక అధ్యక్షులు శేషు పని, ఆర్‌పిఎస్ రాయలసీమ జిల్లాల కన్వీనర్ శంకర్ గౌడ్, జాతి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేంపేట రాంబాబు, ఆర్‌పిఎస్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు పెరుగు శివకృష్ణ యాదవ్, అఖిల భారత బెస్త మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పిజి వెంకటేష్, బహుజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు దత్తు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



సబ్ జూనియర్ జోనల్ ఫుట్బాల్ ఛాంపియన్ షిప్ కు రిడ్జ్ పాఠశాల విద్యార్థులు

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

లక్ష్మీపురంలోని రిడ్జ్ పాఠశాలకు చెందిన ఎండి అఫాన్, జ్యోతి స్వరూప్, తరుణ్, శ్రీనివాస్ ఈనెల 6న అవుట్డోర్ స్టేడియంలో జరిగిన ఫుట్బాల్ జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో చక్కటి ప్రతిభ కరపరిచి కర్నూలు జిల్లా జట్టుకు ఎంపికకు అయ్యారు. ఈ ఎంపికైన క్రీడాకారులు 9న నంద్యాలలో జరగబోయే తుంగభద్ర జోనల్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ పాల్గొంటారు. ఈ ఎంపిక పట్ల పాఠశాల సిఇఒ జి గోపీనాథ్ మాట్లాడుతూ తమ స్కూల్ విద్యార్థులు చక్కటి ప్రతిభను కనబరిచి జిల్లా టీంకు ఎంపిక కావడం చాలా ఆనందకరమని అన్నారు. జోనల్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ లో కూడా చక్కటి ప్రతిభను కనబరచాలనీ కోరారు. కార్యక్రమంలో పాఠశాల డీన్ రాజేంద్రన్, పాఠశాల ప్రిన్సిపల్ రాజ్ కమల్ మ్యాథ్యూ విద్యార్థులను అభినందించారు. ఇంతటి చక్కటి ప్రతిభకు కారణమైన కోచ్ బ్రహ్మ కుమార్ ను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది.

సార్వత్రిక సమ్మె దృశ్యమాలిక



సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న ఎపిడబ్ల్యుజెఫ్ నాయకులు మద్దిలేటి, గోరంట్ల తదితరులు



సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న యుజెఫ్ నాయకులు సత్యనారాయణ ,పరమేష్, యూసుఫ్‌ఖాన్, చంద్రమోహన్, ప్రసాద్, కరణ్, చిన్నరామాంజనేయులు, విజయ్, విద్యాసాగర్ తదితరులు



సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న సిఐటియు సిబెళగల్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలుపుతున్న నాయకులు



కోడుమూరులోసమ్మెనుద్దేశించి మాట్లాడుతున్న అబ్దుల్లా,తదితరులు



గూడూరులో సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న సిఐటియు నాయకులు జె.మోహన్, అంగన్‌వాడీలు, ఆశాలు



వెల్దుర్తిలో సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న సిఐటియు నాయకులు నగేష్, ఆశాలు, అంగన్‌వాడీలు



రైతులకు అవగాహన

ప్రజాశక్తి -కోడుమూరు రూరల్

మండల పరిధిలోని ముడుమలగుర్తి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఎఒ మాట్లాడుతూ గ్రామంలో ప్రధానంగా పత్తి, కంది ,సద్ద ,కొర్ర, పంటలను సాగు చేశామన్నారు. 40 రోజులు దాటిన పత్తి, కంది,పంటలలో రసాయనిక ఎరువులు వాడకుండా రసాయనిక ఎరువులు స్ప్రే చేసుకునేవి ఉన్నందున వాటిని వినియోగించుకోవాలన్నారు. ఉదాహరణకు నానో డిఎపి ,నానో యూరియా. పత్తిలో జీడ, రసం పీల్చే పురుగును, పచ్చపురుగుని నివారించుకోవడానికి నీమాస్త్రం, అగ్నిస్త్రం, తయారు చేసుకొని ఆవుపేడ ,ఆవుమూత్రంతో వాడుకోవాలని సూచించారు. కందిలో అంతర్ పంటగా సద్ద, కొర్ర,లాంటి పంటలను ఇప్పుడు కూడా సాగు చేసుకోవచ్చని గ్రామంలోని రైతులకు తెలిపారు. పత్తిలో పొలం చుట్టూ కంచ పంటగా జొన్నని సాగు చేయాలని కందిలో అక్కడక్కడ అలసంద, పెసలు ,అనుములు, లాంటివి అంతర్ పంటలను సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది ప్రదీప్ కుమార్ రెడ్డి, లక్ష్మన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.

జడ్‌పి సిఇఒ ఆకస్మిక తనిఖీ

వెల్దుర్తిలో ఒక రోజు శిక్షణ

ప్రజాశక్తి-వెల్దుర్తి

మండలంలో గోవర్ధనగిరి, బింగిదొడ్డి, మాదార్పురం గ్రామాలను జడ్‌పి సిఇఒ నాసరరెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఐవిఆర్ కాల్స్ వచ్చినప్పుడు చెత్త సేకరణ రోజూ జరుగుతుందా లేదా అన్న దానిపై ఫీడ్‌బ్యాక్ ఇచ్చేదానికి ఐవిఆర్ కాల్స్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. బింగిదొడ్డి, మదార్పురం గ్రామాల్లో చెత్త సంపద తయారీ కేంద్రాలను పరిశీలించారు. చెత్త సంపద తయారీ కేంద్రాలను నిరుపయోగంగా ఉంచరాదన్నారు. వ్యర్థాలను తడిచెత్త, పొడిచెత్త వేరుచేసి ఎరువు తయారుచేయాలని సూచించారు. అనంతరం వెల్దుర్తి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ సుహాసినమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన పంచాయతీ పురోగతి సూచిక శిక్షణా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జడ్‌పి సిఇఒ నాసరరెడ్డి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రతిరోజూ ఉదయాన్నే గ్రామాలకు వెళ్ళి పారిశుధ్య పనులు , తాగునీటి క్లోరినేషన్ విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. పారిశుధ్యం సక్రమంగా నిర్వహించని కొంతమంది కార్యదర్శులకు హెచ్చరికలు జారీచేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సర్వేలను సరైన సమయంలో సక్రమంగా పూర్తిచేయాలని సూచించారు. సర్పంచులను సమన్వయం చేసుకొని పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు , సచివాలయ ఉద్యోగులు వారి విధులు సక్రమంగా నిర్వర్తించాలని, పంచాయతీ కార్యదర్శి ఆధీనంలో సచివాలయ ఉద్యోగస్తులు పనిచేయాలన్నారు. లేకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకునే అధికారం కార్యదర్శికి ఉందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.